# పేకాట స్థావరంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ..?

## ఓ వ్యక్తిపై దాడి- జెకే ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఘటన



ఇల్లందు, ఎన్ 45 న్యూస్: ఇల్లందు పట్టణంలోని జెకే ఆర్ ఆర్ కాలనీలో ఓ వ్యక్తిగత కొన్ని రోజులుగా పేకాట శిబిరం ను ఏర్పాటు చేస్తూ యువతను పేకాటకు బానిస చేస్తున్నట్లు తెలిసింది.ఇదే క్రమంలో ఈరోజు( గురువారం) పేకాట స్థావరంలో పేకాట ఆడుతున్న యువ వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. పేకాటలో లావాదేవీల వ్యవహారంలో పేకాట నిర్వాహకుడు ఇల్లందు కు చెందిన వెంకటేష్ పై పేకాట రాయుళ్ల ఘర్షణకు పాల్పడినట్లు తెలిసింది. ఏది ఏమైనా పోలీసులు చిత్తశుద్ధితో విచారణ చేసి పేకాట రాయుళ్ల తోపాటు నిర్వాహకుడు పై చర్య తీసుకుంటే మిగతా యువత చెడు మార్గాన వెళ్లకుండా వారి భవిష్యత్తును కాపాడిన వారు అవుతారని ఆర్ అండ్ ఆర్ కాలనీలోని కొందరు పోలీసులను వేడుకుంటున్నారు.